క్లుప్తంగా

కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలపై ఉద్యమిద్దాం



నిజామాబాద్‌నాగారం: పాలకులు తెచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలపై ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని కార్మిక సంఘాల నాయకులు దేవరాజు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే పోరాటాలతో అందరికి న్యాయం చేయవచ్చన్నారు. నాయకులు విజయ్‌కుమార్, ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ్‌లాల్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: వినాయక్‌నగర్‌లోని స్వరంజలి సంస్థ కార్యాలయంలో ఆదివారం సామాజిక సంస్థ ద్వారా అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలుగు కవి ప్రేమ్‌లాల్‌ను సంస్థ అధ్యక్షులు వేముల శేఖర్ సన్మానించారు. ప్రేమ్‌లాల్ మాట్లాడుతూ.. మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏకి మార్చాలి



నిజామాబాద్‌అర్బన్: ముదిరాజ్ కులస్తులను బీసీ డీ నుంచి ఏకి మార్చాలని ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. ఖలీల్‌వాడిలోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులంతా ఏకమై జిల్లాలో మహాసభను ఏర్పాటు చేయడం శుభ సూచకమన్నారు. అదే విధంగా ముదిరాజ్ కులస్తులు రానున్న ఎన్నికల్లో సర్పంచులుగా ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా గెలుపొందే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ముదిరాజ్‌లు ఏకం కావాలన్నారు. జిల్లా ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు కరాటే రమేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజారాం, వినోద్, జక్కం అశోక్ తదితరులు పాల్గొన్నారు

పదవీ విరమణ సన్మానం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/కళాశాల (సీఈవో) ప్రిన్సిపల్ మెరిగే సత్యనారాయణ శనివారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా కళాశాలలో ఆదివారం ఆయనకు అధ్యాపకులు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గురుకుల మల్టి జోనల్ అధికారిణి అలివేలు, బాసర జోనల్ ఆఫీసర్ రాణి, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ కిషన్, సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ



జక్రాన్‌పల్లి: మండలంలోని వివేక్‌నగర్ తండాలో గిరిజనులు తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు బుట్టలో మొలకెత్తిన గోధుమ మొలకలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. వారు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు విటల్ నాయక్, శంకర్ నాయక్, కార్బరీ, జితేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



ధర్పల్లి: మండల కేంద్రంలో ఆదివారం గ్రామస్తులు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి దేవతలకు పోతురాజుల ఆధ్వర్యంలో నైవేద్యాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. శ్రావణమాసం ప్రారంభంలో గ్రామదేవతలకు వేసిన ముడుపులను విప్పారు. శ్రావణమాసం పూర్తయిన సందర్భంగా ముడుపులు విప్పి మొక్కులు చెల్లించుకుంటామని గ్రామస్తులు పేర్కొన్నారు.



డిచ్‌పల్లి మండలం సుద్దులం-కొరట్‌పల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేసిన అధికారులు



డిచ్‌పల్లి మండలం యానంపల్లి- యానంపల్లి తండా వెళ్లే మార్గంలో వరద కారణంగా రాకపోకలు నిలిపివేసిన అధికారులు



పారుతున్న న్యావనంది చెరువు అలుగు



పాకాలలో పొలాల్లో నుంచి పారుతున్న బైలూరు వాగు

నిలిచిన రాకపోకలు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. ఈక్రమంలో ఆదివారం అన్ని మండలాలు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారి, అలుగులు పారుతున్నాయి. వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు మండలాలు, గ్రామాల్లో వరద నీరు రోడ్లు, వంతెనలపై నుంచి జోరుగా ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల రహదారులు కోతకు గురవ్వడంతోపాటు, కుంగిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. నగరంతోపాటు మండలాలు, గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ గృహాల్లో ఉన్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆయా మండలాల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. నగర శివారు కాలనీల్లోని వర్షపునీరు భారీగా నిలిచింది. ప్రధాన డ్రెయినేజీలు, పూలాంగ్‌వాగు వరద నీటితో నిండిపోయాయి. బస్టాండ్, రైల్వేస్టేషన్, ఖలీల్‌వాడి ప్రాంతాలు జలమయంగా మారాయి. మరోవైపు మున్సిపల్ అధికారులు అధిక వర్షం వల్ల అప్రమత్తంగా ఉండి వర్షపునీటిని ఎప్పటికప్పుడు క్లీయర్ చేశారు. మున్సిపల్ కమిషనర్ మకరంద్ రైల్వే అండర్ బ్రిడ్జి, అర్సపల్లి, మాలపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. మోపాల్ మండలం మంచిప్ప గ్రామస్తుడు బాదావత్ సురేష్‌కు వరదలో కొట్టుకొచ్చిన సుమారు 20కిలోల బరువున్న చేప దొరికింది.

– సాక్షి నెట్‌వర్క్



గుండారం గ్రామంలో చెరువు నిండి అలుగుపారుతున్న దృశ్యం



ముత్తకుంట రోడ్డు పైనుంచి వాగు ఉధృతంగా ప్రవహించడంతో అడ్డంగా పెట్టిన ట్రాక్టరు



ఇందల్వాయి మండలం వెంగల్‌పాడ్ వద్ద తెగిపోయిన రోడ్డు



తూంపల్లి గ్రామంలోని వంతెన పైనుంచి ప్రవహిస్తున్న కప్పల వాగు



డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపునీరు, నీటిలో ఆగిపోయిన కారు



భారీ వర్షం కారణంగా డిచ్‌పల్లి ఖిల్లా చెరువులో చేరిన నీరు



నగరంలో ఎన్టీఆర్ చౌరస్తా రోడ్డుపై



సిర్‌పూర్ - ముదక్‌పల్లి మార్గంలో అడ్డుగా పెట్టిన ట్రాక్టర్



రూరల్ మండలంలో లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న పోలీసులు



నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డుపై నిలిచిన నీరు



మోపాల్ మండలం ముదక్‌పల్లి వద్ద పొలాల నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు



జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో అలుగు పారుతున్న పెద్ద చెరువు



రామడుగు ప్రాజెక్ట్ అలుగుపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు



సిర్నాపల్లి వద్ద వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వాగు



నర్సింగ్‌పల్లి గ్రామ శివారులో నీటమునిగిన పంటపొలాలు



మంచిప్ప, అమ్రాబాద్ గ్రామాల మధ్య రోడ్డుపై నుంచి పారుతున్న వర్షపు నీరు



మంచిప్ప పెద్ద చెరువులో చిక్కిన భారీ చేప

సంగీతంతో పనిలో ఉత్సాహం పెరుగుతుంది





మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మకరందు.. కార్యక్రమంలో అవార్డులను అందజేస్తున్న అతిథులు



మాట్లాడుతున్న సినీనటి ఎస్తర్ నోరోన్హా

నిజామాబాద్ రూరల్: సంగీతంతో పనిలో ఉత్సాహం పెరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం సంగీత్ కల్చరల్ అకాడమీ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్, విశిష్ట అతిథిగా సినీ నటి ఎస్తర్ నోరోన్హా హాజరయ్యారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, సంస్కృతి అలవడడానికి సంగీతం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సినీ నటి మాట్లాడుతూ.. ఇందూరు రావడం సంతోషంగా ఉందన్నారు. తనకు కళాకారులన్నా కళలు అన్న చాలా ఇష్టమన్నారు. సినీ నటి పాడిన పాట అందరిని ఆకట్టుకుంది. ప్రముఖ గాయకుడు అష్ట గంగాధర్ పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రముఖులకు అవార్డులను అందజేసి సన్మానించారు.చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాధ ప్రసాద్‌కి కలంయోధ అవార్డును విశిష్ట అతిథులు సినీనటి ఎస్తర్ నోరోన్హా అందజేశారు. విద్యావేత్త వాణిగడ్డం, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్, గైన గంగారాం, క్రాంతి, హరి ప్రసాద్, రెంజర్ల రాజేష్, గాయకురాలు విజయ, కాసర్ల నరేష్ రావు, అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు అష్ట గంగాధర్, అధ్యక్ష కార్యదర్శులు రవినాయక్, క్రాంతికుమార్, సిర్పలింగం, చింతల గంగాధర్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	35	50	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	75	చిక్కుడుకాయ	45	70
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40

స్క్రీన్-2 గబ్బర్‌సింగ్(తెలుగు)-10.30,1.30 4.30,7.30,10.30

స్క్రీన్-3 తంగలాన్(తెలుగు)-11.50
సరిపోదు శనివారం(తెలుగు)-3.10 6.45,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45
గబ్బర్‌సింగ్(తెలుగు)-10.20

స్క్రీన్-2 స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45

స్క్రీన్-3 కాలం రాసిన కథలు(తెలుగు)-10.05
కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10
నేను కీర్తన(తెలుగు)-4.25
ఆయ్(తెలుగు)-7.40
స్త్రీ-2(హిందీ)-10.45

స్క్రీన్-4 సీతారాం సీత్రాలు(తెలుగు)-9.40
సరిపోదా శనివారం(తెలుగు)-12.30
తంగలాన్(తెలుగు)-4.05
డిమోంటీకాలనీ-2(తెలుగు)-7.25,10.35

లలితామహల్ సరిపోదా శనివారం(తెలుగు)

దేవి తంగలాన్(తెలుగు)-11.00,2.15,6.00
గబ్బర్‌సింగ్(తెలుగు)- 9.15 (రాత్రి)

నటరాజ్ గబ్బర్‌సింగ్(తెలుగు)

విజయ్ గబ్బర్‌సింగ్(తెలుగు)-11.00, 2.15, 6.00 -మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.00

గెలుపోటములను సహజంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో రవి కుమార్

పెర్కిట్(ఆర్మూర్): క్రీడాకారులు పోటీల్లో గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవికుమార్ అన్నారు. ఆర్మూర్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలను ఎస్‌హెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. టోర్నిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 31 నుంచి అక్టోబర్ 4 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మేడిదాల రవిగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మీ నర్సయ్య, జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ చైర్మన్ బొజ్జ మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భూపతి, కోశాధికారి మర్కంటి గంగా మోహన్, శ్రీనివాస్, పెంట జలందర్, రాజ్‌కుమార్, సంగీత రావు, అనిల్, నవీన్, నరేష్, సాయి మౌర్య, భూమేశ్వర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎడ్ల పొలాల అమావాస్య

నిజామాబాద్ రూరల్: శ్రావణ మాసం తరువాత వచ్చే అమావాస్యను ఎడ్లపొలాల అమావాస్యగా అన్నదాతలు ఘనంగా నిర్వహించుకోనున్నారు. నేడు (సోమవారం) అమావాస్య సందర్భంగా రైతులు ఎడ్లను పూజించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించనున్నారు. గతంలో కర్షకులకు ఎడ్లు, ఆవులు, ఆంబోతులు ఉండేవి. వాటిని అమావాస్య నాడు నైవేద్యాలు సమర్పించి, పూజించేవారు. అనంతరం ఎడ్లను బండ్లను కట్టి గ్రామం చుట్టు తింపుతారు. ప్రస్తుతం చాలా మంది రైతులకు ఎడ్లు లేకున్న మట్టితో చేసిన ఎడ్లను పూజించి పండుగను నిర్వహించుకోనున్నారు. అలాగే ఎడ్లు లేనివారు కదం మొక్కకు పూజలుచేసి ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు. పొలాల అమావాస్య రోజు గోసేవ, గోదానం చేస్తే అనుకున్న పనులు నెరవేరుతాయని ప్రగాఢనమ్మకం. ప్రతి రైతు కుటుంబం పొలాల అమావాస్య రోజున బంధువులను పిలిచి, చుట్టు పక్కల వారిని పిలిచి సహపంక్తి భోజనాలు చేసి తరిస్తారు.

ఆర్మూర్ ఎస్సైగా ఇంద్రకరణ్ రెడ్డి



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎస్సైగా ఇంద్రకరణ్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహించిన ఇంద్రకరణ్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు.